# మద్యం మత్తులో తండ్రిని చంపిన తనయుడు

**జహీరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** మద్యం మత్తులో కన్న తండ్రిని కడతేర్చిన సంఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. జహీరాబాద్ సిఐ బి రాజు, కోహీర్ ఎస్ సురేష్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన చాకలి దిలీప్ (28)కు 3 సంవత్సరాల క్రితం వివాహనం జరిగిందని, మధ్యానికి బానిసైన దిలీప్ వేదింపులను తాళలేక భార్య పుట్టించికి వెళ్లిపోయిందన్నారు. భార్య లేకపోవడంతో మధ్యానికి అతిగా బానిసై నిత్యం తల్లిదండ్రులను వేదించేవాడని, భార్యను ఇంటికి తెమ్మని రబస చేసేవాడన్నారు. ఎప్పటి లాగే ఆది వారం రాత్రికి మధ్యం తాగివచ్చి తండ్రి చాకలి నరసింహులు (55)పై గొడవ పెట్టుకుని కర్రతో నర్సింహులుపై దాడి చేశాడన్నారు. గాయాలకు గురైన నరసింహులను చికిత్స నిమిత్తం రాత్రికి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స అందుకుంటూ తుదిశ్వాస విడిచారన్నారు. చాకలి దిలీప్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాజు వివరించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# అడిషనల్ డీసీపీ అడ్మిన్‌ను కలిసిన నూతన ఎస్ఐలు



పూల మొక్కను అందజేస్తున్న ఎస్ఐ నాగరాజు

**సిద్దిపేట రూరల్, జూలై 31, ప్రభాతవార్త :** జిల్లాలో ఇటీవల వివిధ పోలీసు స్టేషన్లకు బదిలీపై వచ్చిన ఎస్ఐలు సోమవారం సీపీ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపోగు మహేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించారు. కొమురవెల్లి ఎస్ఐగా నూతనంగా విచ్చేన నాగరాజు, కోహేడ ఎస్ఐగా నూతనంగా విచ్చేసిన సి. హెచ్. తిరుపతిలు అయాపోలీసు స్టేషన్లలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం అడిషనల్ డీసీపీ అడ్మి న్ సందెపోగు మహేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా విచ్చేసిన ఎస్ఐలను మహేందర్ అభినందించి అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.



మంత్రి హరీష్‌రావును కలిసిన కార్పోరేటర్ కుటుంబ సభ్యులు

## అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**మంత్రి హరీష్‌రావుతో కార్పోరేటర్ వినతి**

**రామచంద్రాపురం, జులై 31, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు వినతి చేశారు. సోమవారం హైద్రాబాద్లఓని మంనరతి నివాస గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి మర్యాద పూర్వకంగా కలుసుకుని డివిజన్ పరిధిలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు కార్పోరేటర్ వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూరుగడ్డ నగేష్, బూరుగడ్డ రాకేష్‌లు ఉన్నారు.

**నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలి-కార్పోరేటర్**

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో సోమవారం కార్పోరేటర్ పుష్పనగేష్ పర్యటించారు. కాలనీలోని హెచ్‌బి పెట్రోల్ పంప్ వెనుకాల కొనసాగుతున్న డ్రైనేజి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. డ్రైనేజి పనులు నాణ్యతతో చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## నెల రోజులు జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పి యం రమణకుమార్**

**సంగారెడ్డి టౌన్, జులై 31, ప్రభాతవార్త:** జిల్లాలో నెల రోజుల పాటు (1 ఆగస్టు నుంచి 31వ తారీఖు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1961 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి యం రమణకుమార్ పేర్కొన్నారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ సమావేశాలు నిర్వహించరాదన్నారు. జిల్లాలో శాంతి భద్రతల కొరకు ప్రతి ఒక్కరు జిల్లా పోలీసులకు సహకారం అందించాలన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ప్రజా వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పి హెచ్చరించారు.

## భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలు పట్టించుకోలేదు

**బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం**



విలేకరులతో మాట్లాడుతున్న చంద్రం

**సిద్దిపేట రూరల్, జూలై 31, ప్రభాతవార్త :** భవన నిర్మాణ రంగాల కార్మికులకు బిఆర్ఎస్ సర్కారు హామీలు ఇవ్వడమే తెలుసు తప్ప అమలు చేయడం చేతకాదని బిఎన్అర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కార్మికులను మోసం చేయడానికి మరో ఉచిత హామీతో బిఆర్ఎస్ సర్కారు ముందుకు వస్తుందని కార్మికులు నమ్మొద్దన్నారు. గత 10 యేండ్లుగా గుర్తుకు కానీ కార్మికులు ప్రభుత్వానికి ఇప్పడు గుర్తుకు వచ్చారని ప్రశ్నించారు. ఎన్నికల కోసం చేతగానీ హామీలు ఇస్తున్నారని తెలిపారు. కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు పిల్లలకు కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యను అందించాలన్నారు. ఈఎస్ఐ అసుపత్రి ఏర్పాటు చేయాలని రూ.10 లక్షల బీమా చెల్లించాలన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు ఏనాడు కార్మికులను పట్టించు కోలేదన్నారు. కార్మికులకు అందుతున్న సౌకర్యాలు గత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసినవేనని తెలిపారు. ఓట్ల కోసం కార్మికులకు హామీ ఇస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో తోట్ల నర్సింహులు, నూకల ఎల్లం, బాలకిషన్, కోటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమికుడికి జీవిత ఖైదు

**రామచంద్రాపురం, జులై 31, ప్రభాతవార్త:** అమ్మయిని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి మోసం దారుణంగా హత్య చేసిన ప్రేమికుడు, హంతకుడికి కోర్టు జీవత ఖైదు విధించింది. ఇందుకు సంబంధించి రామచంద్రాపురం పోలీసుల కథనం ప్రకారం... రామచంద్రాపురం పోలీసు ఠాణా పరిధిలోన ఎల్ఐజి కాలనీకి చెందిన లావణ్యను సునీల్ కుమార్ (25) ప్రేమించి పెళ్లి చేసుకుంటానని, మస్కట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని హైద్రాబాద్ ఎయిర్ పోర్టుకు తీసుకుపోయి విమానం వెళ్లిపోయిందని మాయమాటలు చెప్పి ఓ హోటల్‌కు తీసుకుపోయి హత్య చేసి సూట్‌కేసులో శవాన్ని కుక్కేసి సూరారం వద్ద కాలువలో పడేశాడన్నారు. లావణ్య తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు రామచంద్రాపురం పోలీసులు కేసు నమోదు చేయగా నిందితుడు సునీల్‌కుమార్‌కు జీవిత ఖైదు విదిస్తూ సోమవారం సంగారెడ్డి మొదటి ఎడిషనలన సెషన్ న్యాయమూర్తి జి సుదర్శన్ తీర్పు ప్రకటించారు. 2019 ఏప్రిల్ 4న జరిగిన సంఘటనపై జిల్లా నాయమూర్తి తీర్పు వెలువరించడం పట్ల కుటుంబ సభ్యులకు ఓదార్పు లభించినట్లుయింది. కేసును పరిశోధన చేసిన అధికారులు ఏసిపి రామ చంద్రారావు, ఎన్స్ పెక్టర్ సంజయ్‌కుమార్, రామచంద్రాపురం ఎస్‌హెచ్ఓ నరేందర్‌రెడ్డి, పిపి శ్రీనివాస్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ గాలిరెడ్డి, నరసింహులులను సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

## రైతు బీమాకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**జడ్పీటిసి సభ్యురాలు పైతర మీనాక్షి సాయి కుమార్**

**మునిపల్లి, జులై 31, ప్రభాతవార్త:** అర్హులైన రైతులు అందరూ రైతు భీమా కోసం ధరఖాస్తులు చేసుకోవాలని జడ్పీటిసి సభ్యురాలు పైతర మీనాక్షి సాయి కుమార్ సూచించారు. 18 జూన్ 2023 నాఇకి పట్టాపాసుపుస్తకాలు అందుకు న్న రైతులు గుంట భూమి ఉన్నా రైతు భీమా కోసం ధరఖాస్తు చేసుకోవాల న్నా రు. రైతులు తమ పట్టాపాసుపుస్తకం, ఆదార్‌కార్డు, నామిని ఆదార్ కార్డు జిరాక్సు పత్రాలను ధరఖాస్తు పత్రంలో జత చేసి క్లస్టర్ ఏఈఓలకు అందచేయాల న్నారు. ఆగస్టు 5వ తేదీలోపు రైతులందరూ ధరఖాస్తులు చేసుకోవాలని సూచిం చారు.

# కల్తీమే.. గల్తీ.. ఫత్తాలేని ఫుడ్ ఇన్స్‌పెక్టర్

- నాణ్యత పాటించని హోటల్స్
- కాసులు దండుకుంటున్న ఫుడ్ స్టాల్స్
- దాబాల్లో నిల్వ చికెన్ మాంసం
- విచ్చల విడిగా కర్రీ సెంటర్లు
- తనిఖీలకు దూరంగా ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు
- అనుమతులు లేకుండా ఫుడ్ స్టాల్స్
- నాలుగు జిల్లాలకు ఒకే అధికారి

**నారాయణఖేడ్, జూలై 31 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజవర్గంలోని ఆయా మండలాల్లో ఫుడ్ సెంటర్లు, హోటల్స్, బేకరీలు, రెస్టారెంట్లు అనేకంగా నెలకొల్పుతున్నారు. ఆయా మండలాల్లోని దుకాణాల యజమానులు కాసుల వేటలో నిమగ్నమై ప్రజల ఆరోగ్యాలతో చేలగాటం అడుతున్న నారాయణఖేడ్‌లో మాత్రం అడ్డు అదుపులేకుండా పోయిందని ఈ ప్రాంత ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణఖేడ్‌లో నియోజకవర్గ కేంద్రానికి ఆయా మండలాల ప్రజలు ఆయా కార్యాలయ, ఇతర పనుల అవసరాల నిమిత్తం వచ్చే వారు ఆయా హోటళ్లలోకి వెళ్లి టీపిన్, లేక భోజనం చేయక తప్పదు. హోటళ్ల యజమానులు ఇదే అదునుగా చేసుకుని రెస్టారెంట్, భోజన హోటల్స్, టీపిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు, బేకరీ యజమానులు, ఆహార పదార్థలపై నాణ్యత పాటించడం లేదు. దీంతో ప్రజలకు డయోరియా, డీహైడ్రేషన్, వాంతులు వీరేచనాలతో బాధపడుతున్న సందార్భాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. కాగా అందుకు అధికారుల నిర్లక్షం, ఆలసత్వం వల్ల ఇది జరుగుతుంది. తాగేనీరు తినే తిండి సర్వం కల్తీమాయమవుతుంది. నారాయణఖేడ్ పట్టణంతో పాటు మనూరు, నాగల్‌గిద్దా, కంగ్టి, సిర్గాపూర్, నిజాంపేట, కల్హేర్, మండలాల్లో సుమారుగా వందల సంఖ్యలో హోటళ్లు, బేకరీ సెంటర్లు , దాబాలు, కర్రీ పాయింట్లు అనేకంగా ఉన్నాయి. ప్రతి దుకాణ దారుడు తప్పరిసరిగా ఆహార తనిఖీ అధికారి నుంచి సంబంధిత అనుమతుతులు పొందాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకుని వ్యాపారాలు చేసుకోవాల్సి ఉన్నా చేసుకోవడం లేదు. అందుకు అధికారులకు మామూళ్లు అప్పజేప్పుకుంటు ఎంతో కొంత ఇస్తూ వ్యాపారాలు చేసుకుంటు మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసుకుంటున్నారు. అందుకు అధికారులు కూడా చూసి చూడనట్లుగా, నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుంటారు. అందుకు దుకాణాదారులు దర్జాగా తమ ఇష్టాం వచ్చిన రితీలో వ్యాపారాలు చేసకుంటూ ప్రజలకు కుచ్చు టోపి పెడుతున్నారు. కాగా హోటళ్లలో మిర్చి, గారె పునుగులు, బోండాలు, పూరి, ఇడ్లీ, దోషా, బేకరీల్లో, మిగిలిన ఆహార పదర్థాలు, దాబాల్లో నిల్వ చికెన్, మాంసం, చేపలు, మంచినూనె, గోదమ పిండి అన్నింట్లో సైతం నాసి రకం వస్తువులు ఉపయోగిస్తున్నారు. అందువల్ల ప్రజలు టీబీ, క్యాన్సర్ గుండెజబ్బులు, అల్సర్ తదితర రోగాల బారినపడుతున్నారు. నిబంధనాలు గాలికీ: ప్రతి దుకాన దారుడు క్యాటరింగ్ నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ప్రతి సంవత్సరానికి ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. నిబంధనల ప్రకారం అధికారులు తనిఖీ చేసి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది కానీ ఇందుకు విరుద్ధంగా ఎవరు ఎక్కువ ముడుపులు ముట్ట చేబితే వారికి తోందరగా అనుమతులు ఇస్తారనే ఆరోపణలు ఈ ప్రాంత ప్రజల నుంచి వినిపిస్తుంది. ముఖ్యంగా నూతన లైసన్స్ జారీలో ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇచ్చిన వారికే అనుమాతులు ఇస్తున్నారన్న అనుమానాలు ప్రజల నుంచి ఎదురవుతన్నాయి. కాగా నారాయణఖేడ్‌తో పాటు నాగల్‌గిదా కంగ్టి మండలల్లో అనేకంగా అనుమతులు లేకుండా హోటల్ క్యాటరింగ్ పాయింట్లు కర్రీ పాయింట్‌లు దాబాలు విచ్చలవిడిగా అనేకంగా వెలుస్తున్నాయి. నారాయణఖేడ్‌కు సరిహద్దులో ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దులో ఉండటంతో దాబా యజనుములు రాత్రి 12 గంటల వరకు సిట్టింగల్ చేసిన పోలీసులు కూడా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు అనేకంగా ఉన్నాయి. నారాయణఖేడ్‌లో డీఎస్పీ కార్యాలయం ఉన్నా పోలీసులు కూడా ఎలాంటి తనిఖీలు చేయడం లేదని ఈ ప్రాంత ప్రజలు తమ ఆవేదదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి దాబాలో సిట్టింగ్‌కు అనుమతులు లేకున్నా దాబాల్లో సిట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రానికి సంగారెడ్డికి 85 కిలోమీటర్ల దూరం ఉండటంతో ఇక్కడికి వచ్చి అధికారులు తనిఖీలు చేసిన సందర్భాలు ఏన్నాడు లేవు. నారాయణఖేడ్ ప్రాంతంలో మినరల్ ప్లాంట్ల యాజమానులు సైతం ప్రమాణాలు పాటించకపోవడంతో కలుషిత నీరు తాగాల్సి వస్తుందని ఆయా గ్రామల ప్రజలు వాపోతున్నారు.



**కిరాణా షాపుల్లో అదే పరిస్థితి**

నారాయణఖేడ్ ప్రాంతంలో అనేకంగా కిరాణా దుకాణాలు ఉన్నాయి. ఆయా దుకాణాల్లో నాణ్యత లేని ఆయా వస్తువులు వినియోగదారులకు ఇస్తున్నారు. ఆయా కంపెనీలకు చెందిన సబ్బులు, కిరాణ సామాగ్రి నూనెలు, ఆయా గ్రామాల్లోని కిరాణా దుకాణాల్లో నాసిరకం వస్తువున్ని అమ్మినా ఎవరు కూడా పట్టించుకోకపోవడం గమనార్హం.

**పర్య వేక్షణ గాలికి:** నాణ్యత లోపాల్ని ఆరికట్టాల్సి న అహార తనిఖీ అధికారి పర్యవేక్షణ గాలికి వదిలేశారు. నాలుగైదు జిల్లాలకు ఒకే అధికారి ఉండటంతో ఎక్కడ కూడా అందుబాటులో ఉండటం లేదనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తుంది. ఇప్పటికైనా కలెక్టరు స్పందించి ఈ ప్రాంత హోటళ్లపైనా దాబాలపైన తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**అధికారి వివరణ..**

ఈ విషయమై ఫుడ్ ఇన్స్ పెక్టర్ ధర్మేందర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన సెల్‌ఫోన్ అందుబాటులో లేదని సమాధానం వచ్చింది.

# శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి రూ.2కోట్ల72లక్షలు

**జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి**



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

**చేర్యాల, జూలై 31, ప్రభాతవార్త :** చేర్యాల మండలం కడవేర్గు గ్రామ శివారులో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 2కోట్ల 72లక్షల ఆర్అండ్‌బి నిధులతో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి మాట్లాడుతూ భారిగ కురుస్తున్న వర్షాల వల్ల ఈ కల్వర్టు ద్వారా ప్రజలు, వాహనాదారులు వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని మంత్రి హరీష్‌రావు సహకారంతో ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి శాశ్వత నిర్మాణం కోసం నిధులు తేవడం జరిగిందని ముత్తిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వాల హాయంలో భారిగా వర్షాలు పడినప్పుడు ఒక్క చెరువు కట్టకూడా లేకుండా తెగిపోయాని ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి చెరువును మిషన్ కాకతీయ ద్వారా పూడికలను తీయించి అటు పంటపొలాలకు ఇటు చెరువు, కుంటల్లో నీటి సామర్థ్యాన్ని పెంచాలని కట్టలపై మట్టిని పోసి బలంగా ఏర్పారుచుకున్నామన్నారు. ఇంత భారి ఎత్తున వర్షాలు పడిన ఎక్కడ కూడా ఒక్క చెరువు కట్ట తెగిపోలేదన్నారు. దేశంలోనే అధికంగా వరిధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణానేనని, వ్యవసాయానికి, ఇండస్ట్రీలకు, పట్టణాల్లో ఎక్కువ కరెంటు వాడకంలో కూడా మన రాష్ట్రమేనని తెలిపారు. భారి వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే బీఆర్ఎస్ పార్టీ కార్యాకర్తల నుండి మొదలుకుని మంత్రుల వరకు సహాయ సహకారాలు అందిస్తుంటే ఇతర పార్టీల వాళ్ళు మొద్దునిద్రపోయి అంతటికి ఈ రాష్ట్ర ప్రభుత్వమే కారణమని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశంలోనే రైతుల ఆత్మహత్యలు తగ్గాయంటే ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, కడవేర్గు ఎంపిటీసి గదరాజు యాదగిరి, ఆర్అండ్‌బి ఈఈ కె.రాజు, ఏఈఈ సందీప్, కడవేర్గు గ్రామ సర్పంచ్ కొమ్ముల స్వప్న, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, ఎంపిటీసీల అధ్యక్షులు గూడూరు బాల్‌రాజు, సర్పంచ్‌ల ఫోరం ఎల్లారెడ్డి, నాలుగు మండలాల యూత్ ఇంచార్జీ శివగారి అంజయ్య, ఏఎంసి డైరెక్టర్ తాటికొండ సదానందం, బీఆర్ఎస్ నాయకులు ఆకుల రాజేష్, నాజర్, సాగర్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ కండువా కప్పుకున్న కాంగ్రెస్, బీజేపి నాయకులు**

మండలంలోని నాగపురి, కడవేర్గు గ్రామాలకు చెందిన కొంత మంది కాంగ్రెస్, బీజేపి నాయకులు ముత్తిరెడ్డి హాయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలకు, అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై చేరారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

## ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక ప్రజావాణి

**జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజావాణి ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక అని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. సామాన్యులు తమ సమస్యలను విన్నవించుకోవడానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. ప్రజావాణిలో విన్నవించిన ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం మంచి కాదన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలి

**ఎల్లారెడ్డిపేట భూ నిర్వాసితుల వినతి**



ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తున్న చూపుతున్న బాధితులు

**తొగుట, జూలై 31, ప్రభాతవార్త :** తొగుట మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామ రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం ఎప్పుడు అందిస్తారని గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు ప్రశ్నించారు. జిల్లా కలెక్ట రేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భూ బాధితులు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. మల్లన్నసాగర్ అదనపు టిఎంసి కాలువల నిర్మాణంకు సేకరించిన భూమికి రెండో విడత పరిహారం అందించాలన్నారు. మల్లన్నసాగర్ అదనపు టిఎంసి కోసం గ్రామంలోని 220 మంది రైతుల నుంచి భూమిని సేకరించారని తెలిపారు. ఎకరాకు రూ.13 లక్షల చెల్లిస్తామని చెప్పి మొదట విడతగా రూ.8 లక్షలు ఇచ్చారని మిగితా రూ.5 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు సకాలంలో నష్టపరిహారం చెల్లించకుండా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. భూ నిర్వాసితులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వెంకట్, నర్సింలు, రాజాగౌడ్, కృష్ణవేణి, ఎల్లయ్య, కనకయ్య పాల్గొన్నారు. కాగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల పరిధిలోగల గౌవరవెల్లి పాత చెరవు గండి పూడ్చలని గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.

## బిఆర్ఎస్ నుంచి సస్పెండైన హుగ్గెల్లి రాములు

**జహీరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సీనియర్ నేత, సదాశివపేట ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులు హుగ్గెల్లి రాములు యాదవ్‌ను బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ తన స్వంత రాజకీయ ప్రయోజనాల కోసం కార్మికులకు అన్యాయం చేస్తూ నిర్ణయాలు తీసుకుంటున్న యంజి రాములును పార్టీ నుంచి బహిష్కరించనట్లు పేర్కొన్నారు. పార్టీ సస్పెండ్ చేసిన విషయాన్ని రాములు దృష్టికి తీసుకుపోగా తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తనకు తెలియదని, తనకు ఏ ఉత్తర్వులు అందలేదన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపుర ం లక్ష్మణ్, గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక జిల్లా జెఎసి చైర్మన్ తునికి మహేష్‌లు హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్దయెత్తున అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు దిగి నెల రోజులు కావస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో 50 వేల మంది సిబ్బంది వివిధ విభాగలలో పని చేస్తున్నారని తెలిపారు. పంచాయతీ కార్మికులకు, సిబ్బందికి కనీస వేతనం అమలు చేయడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగానే జీవో 60 ప్రకారం రూ. 15,600 వేతనాన్ని అమలు చేయాలన్నారు. గతంలో రద్దు చేసిన కేటగిరీలను పునరుద్ధరించాలన్నారు. జీవో నంబరు 510 సవరించి మల్టీపర పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించి అసిస్టెంట్ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని పంచాయతీ కార్మికుల, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలన్నారు. అంతకు ముందు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లో అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ, పంచాయతీ కార్మికుల జెఎసి నాయకులు చొప్పరి రవికుమార్, అమ్ముల బాల్‌నర్సయ్య, బర్మా కొమురయ్య, యాదగిరి, మల్లయ్య, సాయిలు, వెంకటరెడ్డి, దుర్గయ్య, సమ్మయ్య, పంచాయతీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : అనిల్‌కుమార్

**కొల్చారం, జులై 31, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, ప్రజలు ఆధైర్యపడి ఆత్మహత్యలు చేసుకోవద్దని టిపిసిసి ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్‌కుమార్, టిపిసిసి డెలిగేట్ సోమన్నగారి లక్ష్మీ రవీందర్‌రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్‌లు అన్నారు. మండలంలోని సంగయిపేటలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువ రైతు కుమ్మరి మహిపాల్ ఆత్మహత్య చేసుకున్నాడు. కుమ్మరి మహిపాల్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు గ్రామానికి చేరుకుని కుమ్మరి మహిపాల్ కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుతో యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కానరాక ఆత్మహ త్యలకు పాల్పడుతున్నారని, ఇక ముందు ప్రజలు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన అందిస్తుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం కుల వృత్తులు చేసుకునే వారికి ప్రోత్సహించడం లేదని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపిపి అధ్యక్షులు జ్యోతి సురేష్, నర్సాపూర్, కౌడిపల్లి, వెల్దుర్తి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, శ్రీనివాస్‌రావు, మహేశ్వర్‌రెడ్డి, నర్సాపూర్ ఎంపిటిసి సభ్యులు అశోక్, లింగం, నర్సింగరావు, ఉదయ్, మైనార్టీ నాయకులు అజ్మత్, కొల్చారం యువత విభాగం అధ్యక్షులు దర్జీ రాజు, పుల్లబోయిన దుర్గేష్, పుల్లబోయిన మల్లేష్, మెదక్ పట్టణ మైనార్టీ నాయకులు హఫీజ్ మొల్సాబ్ తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## బీసీలకు రుణ సహాయం అందజేయాలి: ఆలకుంట హరి

సికింద్రాబాద్, జూలై 31 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజవర్గం తార్నాక డివిజన్‌కు చెందిన బీసీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 1లక్ష రూపాయల రుణ సదుపాయం అందించాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ యువజన విభాగం నగర అధ్యక్షుడు ఆలకుంట హరి కోరారు. సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలకుంట హరి మాట్లాడుతూ తార్నాక డివిజన్‌లో చాలామంది బీసీలు పేదరికంలో ఉన్నారని తెలిపారు. డివిజన్ నుంచి దరఖాస్తు చేసుకున్నవారందనికి రుణ సహాయం అందజేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను కోరినట్లు తెలిపారు.

### గాంధీనగర్ సీఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



సికింద్రాబాద్, జూలై 31 ప్రభాతవార్త: గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న ఓ. రవికుమార్ నాయక్‌ను బీఆర్ఎస్ బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శాలువాకప్పి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యాక్రమంలో కొత్తూరు వెంకటేష్, లంకరాజు, సురేష్, మహేందర్‌గౌడ్, ముక్కశ్రీను, కుమార్ యాదవ్, శివకుమార్, సురేష్‌కల్యాణ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను కాపాడండి

**ఎన్ఎంసి బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్**



ప్రజా వాణిలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్ తదితరులు

నిజాంపేట, జూలై 31 ప్రభాతవార్త : చెరువులను ఆక్రమించి నిర్మాణాలు జరుపుతున్న రియల్‌సంస్థలపై తగిన చర్యలు తీసుకొని చెరువులను కాపాడాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ భాజపా అధ్యక్షులు ఆకుల సతీష్ ప్రజావాణిలో అధికారులను ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట ఆచార్యకుంట ఎఫ్‌టిఎల్ ఫార్చ్యూన్ సంస్థ, బాచుపల్లి పెద్ద చెరువు తూము నాలాను ఆక్రమించి ఆకృతి కన్‌స్ట్రక్షన్స్ సంస్థ, కౌసల్యకాలనీలో ప్రభుత్వస్థలం ఆక్రమించి మా విల్లాస్ సంస్థలు నిర్మాణాలు కొనసాగిస్తున్నాయన్నారు. ఈవిషయమై అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేశమన్నారు. ఆకృతి కన్‌స్ట్రక్షన్స్ నిర్మాణానికి అనుకూలంగా పెద్ద చెరువు తూము, నాలాని మార్చడంతో పాటు సర్వేనంబర్ 454లోని 300గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అడ్డదారిలో హెచ్ఎండిఏ అనుమతులు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కృష్ణ, కార్యదర్శి శేషారావు, అధికార ప్రతినిధ కౌశిక్‌నాయుడు, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి కూకట్‌పల్లి బిజెపి మహిళ నాయకురాలు చేరిక



నూతనంగా కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, జూలై 31, ప్రభాతవార్త : టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు, మల్కాజగిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డి సమక్షంలో టిపిసిసి అధికార ప్రతినిధి, పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం ఆధ్వర్యంలో సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుణ్యవతి తాళ్లూరి, నాదెండ్ల వీరయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు.

## కంటోన్మెంట్ ప్రజలకు అందుబాటులో ఉచిత ఆన్‌లైన్ సేవలు : శ్రీగణేష్




కంటోన్మెంట్‌లో ఉచిత ఆన్‌లైన్ సేవలను కేంద్రాలను ప్రారంభించిన బిఆర్ఎస్ నేత శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,జూలై 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని శ్రీగణేష్ పౌండేషన్ చైర్మన్ ఎన్. శ్రీగణేష్ తెలిపారు. సోమవారం కంటోన్మెంట్‌లోని 1,2,3,4,5 వార్డులలోని వివిధ ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆన్‌లైన్ సేవలు మీ ఇంటి వద్దకే ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ ఆన్‌లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డులు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, వృద్ధాప్య, వితంతు, డిజబుల్ పెన్షన్లు,కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ తప్పు ఒప్పుల సవరణలు వంటి సౌకర్యాల కోసం ఉచితంగా ఆన్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కంటోన్మెంట్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఎస్.జి.ఎఫ్. ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : పద్మారావు గౌడ్



ఈస్ట్ మారేడ్‌పల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం పలహారపు బండి ఊరేగింపులో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

అడ్డగుట్ట,జూలై 31 ప్రభాతవార్త: తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు బోనాలు, ప్రతీకగా నిలుస్తాయని, అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టీ.పద్మారావు గౌడ్, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిలు తెలిపారు. ఈస్ట్ మారేడ్‌పల్లి వడ్డెర బస్తీలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ పౌండర్లు దండుగుల వెంకటస్వామి, డి.మోహన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన పలహారపు బండి ఊరేగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, కాంగ్రెస్ నేత దండుగుల యాదగిరి, బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

## పల్లవు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా పటిష్ట చర్యలు

**ఎమ్మెల్యే మాధవరం**



ద్వారక్‌దాస్ పార్కు ఓపెన్ జిమ్‌లో ఆటపరికరాలు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట జులై 31,ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్‌లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ కుండా పటిష్ట చర్యలు చేపట్టడంలో తనకు సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్‌లకు ఎమ్మెల్యే మాధవరం కృతజ్ఞతలు తెలియజేసారు. సోమవారం బేగంపేటలో రూ 47లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కలిసి శంఖుస్థాపన చేసారు.గతంలో బేగంపేట లోని వివిధ ప్రాంతాల్లో చిన్న పాటి వర్షాలు వచ్చినా లోతట్టు ప్రాంతాల్లో మోకాటి లోతు నీరు నిల్చి ఉండేదని,దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయాన్ని స్థానిక కార్పోరేటర్ టి.మహేశ్వరి తన దృష్టికి తీసుకు రావడంతో ప్రాధాన్యతా క్రమంలో లోతట్టు ప్రాంతాల్లో నిలవకుండా కొన్ని ప్రాంతాల్లో కొత్తగా లైన్లు వేసి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సీఎం కెసిఆర్, మంత్రి కే టీ ఆర్ లు నాలాల అభివృద్ధి కి తీసుకున్న పటిష్ట మైన చర్యల వల్ల నీరు నిలిచి ఉండే సమస్యను కొంత వరకు తగ్గించ గలిగామన్నారు.పూర్తి మేర తగ్గించడానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి,డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్,బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి,జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## మంచి గుర్తింపు ఉన్న సొసైటీ తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**



నూతన డైరెక్టర్లను అభినందిస్తున్న తెలంగాణ న్యాయవాదులు

ధర్నాచౌక్, జూలై 31, ప్రభాతవార్త: దేశంలోనే మంచి గుర్తింపు ఉన్న సొసైటీ తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ అడ్వకేట్స్ మ్యూచ్యువల్ ఎయిడ్ కో ఆపరేటివ్ సొసైటీ కి నూతనంగా ఎన్నికయిన డైరెక్టర్లను తెలంగాణ అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక నిధులు, ఆరోగ్యకరమైన నిర్వహణ, నియంత్రణతో దేశంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న సొసైటీకి డైరెక్టర్లుగా రంగారెడ్డి జిల్లా కోర్టు నుండి పి.శ్రీనాథ్, సికింద్రాబాద్ కోర్టుల నుండి కృష్ణ, నాంపల్లి క్రిమినల్ కోర్టుల నుండి మహేశ్వర్, సివిల్ కోర్టుల నుండి శ్రీధర్ ఎన్నికవటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మణిపూర్ హింసకాండకు ప్రధాని, సిఎం రాజీనామా చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ ప్రతినిధులు

సైఫాబాద్ జూలై 31,ప్రభాతవార్త : మణిపూర్‌లో జరుగుతున్న హింస కాండకు ప్రధాని నరేంద్ర మోడీ,ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి బాధ్యత వహిస్తూ వారి పదువులకు రాజీనామా చేయాలని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ డిమాండ్ చేసింది. సోమవారం హైదర్‌గూడా ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనిటీ ప్రతినిధులు డాక్టర్ సాధు సత్యనాథ్, డాక్టర్ సుక్క డానియల్, ఆడం రాజ్, డాక్టర్ రాధామాథ్స్‌లు మాట్లాడుతూ.. 84 రోజులుగా మాణిపూర్ రాష్ట్రంలో దారుణమైన హింసకాండ జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా మహిళలను నగ్నంగా ఊరేగించిన దృశ్యాలు ప్రపంచం మొత్తం మన దేశాన్ని అసహ్యించుకుంటున్నాయని మండిపడ్డారు. పిల్లలతోపాటు మానప్రాణాలను కాపాడుకోవడం కోసం అడవుల్లోకి పారిపోతున్నవారిని వెంటాడి అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగిస్తుంటే వందల సంఖ్యలో ఆ ఊరేగింపులో పాల్గొనడం సిగ్గుచేటు అన్నారు.ఈ సమావేశంలో యూనిటీ ప్రతినిధులు సుధీర్, ప్రదీప్, రవి, జెరుసలం మత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడి మృతి

నిజాంపేట, జులై 31 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతిచెందిన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఉత్తరఖాండ్, ఉద్ధమ్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన మెహ్‌జాన్ కుమారుడు ఫారుక్(23) జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి హాఫీజ్‌పేటలోని తన బంధువుల వద్ద నివాసం ఉంటూ ఎగ్జిబిషన్స్‌లో బట్టలషాపు నిర్వహించుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. గత వారం రోజులుగా ఫారుక్ బాచుపల్లి కౌసల్యకాలనీలోని గణేష్‌మండపంలో బట్టలషాపు పెట్టి విక్రయిస్తున్నాడు. అదివారం రాత్రి 8:30గంల సమయంలో భోజనం చేసిన ఫారుక్ వ్యర్థాలను బయట వేసేందుకు వెళ్ళి అక్కడి ఇనుప గేటును పట్టుకోవడంతో విద్యుత్‌షాక్‌కు గురై కేకలు వేసాడు. గమనించిన స్థానికులు అతన్ని సమీపంలో వైద్యశాలకు తరలించగా పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే ఫారుక్ మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా కె.చంద్రశేఖర్



చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్‌ను కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేస్తున్న చార్మినార్ నూతన పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.చంద్రశేఖర్

చార్మినార్,జూలై 31 ప్రభాతవార్త : చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా కె.చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పని చేసిన బి.కోటయ్య సిటీ ఎస్‌బికి బదిలీ అయ్యారు.కోటయ్య స్థానంలో ఎస్‌బి నుంచి కె.చంద్ర శేఖర్ చార్మినార్ సిఐగా బదిలీపై వచ్చారు. చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.చంద్రశేఖర్ చార్మినార్ ఏసిపి రుద్రభాస్కర్‌ను కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు.కాగా చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన చంద్రశేఖర్‌ను పలువురు పోలీస్ సిబ్బంది కలిసి అభినందించారు. ఈ సందర్భంగా చార్మినార్ పోలీస్ స్టేషన్ నూతన సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ అందరి సహకారంతో పాతబస్తీలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# బాగ్‌అంబర్‌పేట్‌లో డ్రైనేజీ పైప్‌లైన్లు పునరుద్ధరించండి

**వాటర్స్ వర్క్స్ డిజిఎంకు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ వినతి**



డిజిఎం విష్ణువర్ధన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్

హైదరాబాద్, జూలై 31,ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట్ డివిజన్‌లోని కుమ్మరిబస్తీ మైసమ్మ టెంపుల్‌లైన్‌లో పలుబస్తీల్లో కలుషిత నీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డ్రైనేజీ పైప్‌లైన్‌లను పునరుద్ధరించాలని గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు, డివిజన్ కంటెస్ట్ కార్పొరేటర్ శంభుల ఉషశ్రీ, శ్రీకాంత్‌గౌడ్ వాటర్ వర్క్ డిజిఎం విష్ణువర్ధన్‌ను కోరారు. ఈమేరకు సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ పైప్‌లైన్ సైజు చిన్నగా ఉండటం వల్ల డ్రైనేజీ సమస్యలు తలెత్తి మురికి నీళ్లు మంచి నీళ్లలో కలవడంతో నీరు కలుషితమైతుందన్నారు. దీంతో ప్రజలు అనారోగ్య భారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. కావున వెంటనే డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాల కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిజిఎం త్వరలో నూతన పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసేదిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేరొక్కన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, బస్తీపెద్దలు ఓంకార్, అంజన్ దాస్, గడ్డం అనిల్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీవర్షాలకు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

**బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్ తదితరులు

హైదరాబాద్, జూలై 31,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని చనిపోయిన వారి కుటుంబాలకు 25లక్షలు, వరద బాధితులకు 20వేలు, పంటనష్టపోయిన వారికి ఎకరాలు 20వేలు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఆయన మాట్లాడుతూ వాతావరణశాఖ సకాలంలో హెచ్చరికలు జారీ చేసినా ,విపత్తుల నిర్వహణశాఖ అందుబాటులో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సకాలంలో ఆదేశాలు లేక గత కొన్నిసంవత్సరాలుగా జరుగుతున్నట్లుగానే ఈసారి కూడా విపత్తులు సంభవించాయన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్న 900 కోట్లు విపత్తు నిధులను వాడుకుని తక్షణ సహాయం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో ఇటువంటి పరిస్థితులు వస్తే ముందు చర్యగా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్లాన్ విధిగా తయారయ్యేదని దీనికి అందుబాటులో ఉండే విధంగా కేంద్ర, రాష్ట్ర బలగాలు, అధికార యంత్రాంతం సమయాత్తమై ఉండేదన్నారు. గతంలో ముఖ్యమంత్రి నుంచి ప్రధానమంత్రి వరకు ఇటువంటి పరిస్థితుల్లో బాధితుల వద్దకు వెళ్ళి వారికి అవసమైన నిధులు, భరోసా ఇచ్చే పరస్థితి ఉండేదన్నారు. కానీ కెసిఆర్ హయాంలో అత్యధిక వర్షాపాతం నమోదై, లక్షలాది ఎకరాలు పంటనష్టం జరిగినా .. పదులసంఖ్యలో మృతి చెందినా ఎందరో సర్వం కోల్పోయినా పలకరించకపోవడం బాధాకరమన్నారు. ఈసమావేశంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, పి.సుధాకర్ ముదిరాజ్, రాజేందర్, గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ, శివ, బలరాం, నిఖిల్ పటేల్, వంశీ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించండి

**అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**

అల్వాల్, జూలై 31 ప్రభాతవార్త: సమస్యలు పరిష్కారానికి సహకరించాలని జలమండలి జీఎం సునీల్‌కు అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందించారు. మంచినీటి పైపు లైన్లు, డ్రైనేజి నిర్మాణాలుతో పాటుగా బకెట్ క్లీనింగ్ చేపట్టాలని కోరారు. ఆదర్శ్‌నగర్, తిరుమల ఎన్‌క్లేవ్, శ్రీ బేకరి, మహాభోది ప్రాంతాలులో ఇబ్బంది కరమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సమస్యలు అన్నింటికి పరిష్కారం చూపుతామని జీఎం హామీ ఇచ్చారని కార్పొరేటర్ పేర్కొన్నారు.

## దత్తత పేరుతో చెరువును కనుమరుగు చేసే కుట్ర

**గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్‌రెడ్డి**



ఈద్గోనికుంట చెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు

గచ్చిబౌలి, జూలై 31 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి మం డల పరిధిలోని గోపన్‌పల్లి ఈద్గోనికుంట కబ్జా వెలుగులోకి రావ దంతో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్‌రెడ్డి సోమవా రం శేరిలింగంపల్లి రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్‌తో కలిసి చెరువు ను పరిశీలించారు. మట్టి, బండరాళ్లను భారీ ఎత్తున డంపింగ్ చేసిన కబ్జాదారులు చెరువును మొత్తం పూడ్చివేసిన విషయాన్ని గమనించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగా ధర్‌రెడ్డి మాట్లాడుతూ చెరువుల రక్షణలో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. గౌలిదొడ్డి ఈద్గోనికుంటను సుందరీకరణ పేరుతో జయభేరీ సంస్థ దత్తతకు తీసుకొని చెరువును నామరూపాలు లేకుండా కభళించేందుకు పథకం వేసిందని, అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి అండదండలతో చెరువు ఆక్రమణకు ప్రయత్నాలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు.

### చెరువులో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం



పేట్‌బషీరాబాద్, జులై 31 ప్రభాతవార్త : చెరువులో ఓ గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ చెరువులో మృతదేహం తేలి యాడుతున్న సమాచారం అందుకున్న పోలీ సులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీ శారు. మృతురాలు 45నుండి50 సంవత్సరాల వయసు ఉంటుందని, పసుపు రంగు చీర, నీలి రంగు జాకెట్ ధరించి ఉందని మృతురాలికి సంబం ధించి ఏలాంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహన్ని గాంధీ వైద్యశాలకు తరలించారు. ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

### ఘనంగా రీజెన్సీ కాలేజ్ వీడుకోలు వేడుక



హైదరాబాద్,జూలై 31,ప్రభాతవార్త: మతిపోగొట్టే అందాలు.. మంత్రముగ్ధులను చేసే నృత్యాలతో విద్యార్థులు దుమ్మరేపారు. ఒకవైపు క్లాస్ మాస్ నృత్యాలు,మరోవైపు అందమైన హంసనడకలతో అదరహో అనిపించారు. ఈమేరకు సోమవారం రీజెన్స్ హోటల్‌మేనేజ్‌మెంట్ కాలేజీ వీడుకోలు వేడుక పైగా ప్యాలెస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులు తమ అనుభవాల ను పంచుకున్నారు. చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో బోనాల ఉత్సవాలు విజయవంతం : మంత్రి తలసాని



అంబేద్కర్ సచివాలయంలో మంత్రి తలసానిని కలిసిన దేవాదాయ శాఖ అధికారులు

బేగంపేట జులై 31,ప్రభాతవార్త : అందరి సహకారంతో,కృషితో ఆషాఢ బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బోనాల ఉత్సవాలు ముగిసిన సందర్భంగా సోమవారం దేవాదాయ శాఖ అధికారులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిశారు.వివిధ ఆలయాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లను చేసిన కారణంగా లక్షల సంఖ్యలో వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సంతోషంగా దర్శనం చేసుకున్నారని అన్నారు. మంత్రిని కల్సిన వారిలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ రామకృష్ణ,అసిస్టెంట్ కమీషనర్ బాలాజీ,కృష్ణ తదితరులు ఉన్నారు.

## మల్లాపూర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి**



సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,చేవూరి అరుణ సుదర్శన్

నాచారం, జులై 31 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు రూ 13లక్షల వ్యయంతో మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. గతంలో ఈ ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డికి,కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డికి ఎన్ఎఫ్‌సీ కాలనీలో రోడ్డు సమస్యను ఎదుర్కొంటున్నామని ఎన్ఎఫ్‌సీ కాలనీ అధ్యక్షురాలు చేవూరి అరుణసుదర్శన్, ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పిఎన్ స్వామి వారి దృష్టికి తీసుకొచ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.శ్రవంతి, జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, కాటపల్లి రవీందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పల్లాకిరణ్‌కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్, వై.మల్లేష్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మల్కయ్య, సాంబశివరావు, స్వామి పాల్గొన్నారు.

## నందకిషోర్ వ్యాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన లోథ్ యువకులు



గోషామహల్, జూలై 31ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ సముచిత స్థానాన్ని కల్పించిన గొప్ప నాయకుడని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మంగళ్‌హాట్ డివిజన్‌లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయిన ఇండ్ల ప్రాంతాలను పరిశీలించారు.రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానన్నారు.ప్రజలు నమ్మి బిజెపి పార్టీ గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదన్నారు.నందకిషోర్‌వ్యాస్ బిలాల్ సమక్షంలో లోథ్ యువకులు,పెద్దలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువాలను కప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ అధికారులు విధులను పారదర్శకంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే ముఠాగోపాల్



చిక్కడపల్లి, జూలై 31 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం జిహెచ్ ఎంసి సర్కిల్-15 టౌన్‌ప్లానింగ్ ఏసీపీగా నియమితులైన రమేశ్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను కలిశారు.

### రంగస్థల ప్రముఖులు దీక్షిత్, దేవదాస్‌ల స్మారక ప్రసంగాలు

నాంపల్లి, జూలై 31 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళలశాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని సమావేశ మందిరంలో విశ్వవిద్యాలయ రంగస్థల కళలశాఖ పూర్వ శాఖాధిపతులు దేవదాసు కనకాల, పూర్వ అధ్యాపకుడు డి.ఎస్.దీక్షిత్‌ల జయంతిని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ లలితకళాపీఠం పీఠాధిపతి ఆచార్య కోట్ల హనుమంతరావు అధ్యక్షతన స్మారకోపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రసంగకర్త డా. ఎల్పీ భూషణ్ వీరిరువురి గురించి తెలియజేస్తూ వారితో గల అనుభవాలను స్మరించుకున్నారు.



